బాధితులు ఫిర్యాదు చేస్తే సస్పెండ్ చేస్తా..

గోదావరి వరద పెరిగే అవకాశం ఉంది
పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

వరద సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

బూర్గంపహాడ్, జూలై 22: వరద బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా అధికారులను సస్పెండ్ చేస్తానని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను హెచ్చరించారు. సోమవారం వరద ప్రభావిత ప్రాంతాలను, భద్రాచలం కరకట్టను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి వరద ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల సంరక్షణ, బాధ్యత, నిబద్ధత ప్రభుత్వంపై ఉందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని, మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ఆహారం ఏర్పాటు చేశామన్నారు. వరద బాధితుల నుంచి ఫిర్యాదులు వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో ఏఎన్ఎం, ఆశాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. గర్భిణులను దగ్గరలోని పీహెచ్‌సీలకు వెంటనే తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అందించే ఆహారాన్ని కలెక్టర్, ఎస్పీ నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. ఈ సమీక్షలో కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఏఎస్పీ, ఆర్డీవో, ఇరిగేషన్ సీఈ, ఈఈ, సీడబ్ల్యూసీ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గోదావరి వరద ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు

పర్ణశాల, జూలై 22: కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. సున్నంబట్టి, పర్ణశాల ప్రధాన రహదారిపై గోదావరి నీరు చేరి రాకపోకలు స్తంభించాయి. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు డీఎల్‌పీవో సుధీర్ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాలు సున్నంబట్టి, కాశీనగరం, పర్ణశాల, సంగం, గంగోలు గ్రామాల్లో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. వరద పెరిగే అవకాశం ఉంటే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రంలో తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ముత్యాలరావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సీఐ అశోక్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

'అధికారి మందలింపుతో టీచర్‌కు అనారోగ్యం'

అశ్వారావుపేట టౌన్, జూలై 22: తనను సీడీపీవో అకారణంగా మందలించడంతో అనారోగ్యం పాలయ్యానని ఓ అంగన్‌వాడీ టీచర్ ఆరోపించారు. 'నమస్తే'తో ఆమె చెప్పిన వివరాలు.. మండలంలోని ఊట్లపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రం టీచర్‌గా బండారు కేదారేశ్వరి పనిచేస్తున్నారు. ఆమెకు, ఆయాకు పడడం లేదంటూ అందిన ఫిర్యాదుతో కేంద్రానికి సోమవారం సీడీపీవో వెళ్లి కేదారేశ్వరిని మందలించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు తన కార్యాలయంలోనే ఉంచారు. అక్కడ మరోసారి మందలించడంతో ఆ టీచర్‌కు బీపీ, షుగర్ తగ్గింది. ఆమెను కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చారు.

ఆమెను మందలించలేదు..

దీనిని సీడీపీవో రోజారాణి ఖండించారు. వివరణ కోరిన 'నమస్తే'తో ఆమె ఇలా చెప్పారు. ''ఆ కేంద్రం ఆయాకు, అంగన్‌వాడి టీచర్‌కు కొంతకాలంగా పడడం లేదని అక్కడ గ్రామ పెద్దల ద్వారా తల్లిదండ్రులు నాకు ఫిర్యాదు చేశారు. ఆయాను వేరే సెంటర్‌కు మార్చాం. అంగన్‌వాడీ టీచర్‌ను మందలించలేదు''.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **పాపని** C/o. **సుధాకర్, వయస్సు** : 80సం॥లు, **వృత్తి** : Self Employee, **నివాసం:** ఇ.నెం.1-6-132/133, 10వ వార్డు, ఇల్లందు గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిస్ట్రారు, ఇల్లందు సబ్ రిజిష్ట్రారు వారి పరిధిలోని గల ఇల్లందు మండలం, ఇల్లందు గ్రామం, 10 వార్డు నందు గల ఇ.నెం. 1-6-132/133, **డాక్యుమెంట్ నెం. 266/2021,** స్థల విస్తీర్ణము : 73.6 చ॥గ॥, సర్వే నెం. 609 గల ఆస్తికిహద్దులు : **తూర్పు** : ఎ. ఆర్జున్, **పడమర** : సిసి రోడ్డు, **ఉత్తరం** : వీధి, **దక్షిణము** : ఎస్. మల్యూర్

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **మంతబోయిన శివాని,** C/o. **శ్రీను, వయస్సు** : 42సం॥లు, **వృత్తి** : Self Employee, **నివాసం:** ఇ.నెం. 5-9-29, నెహ్రూనగర్, ఇల్లందు గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిస్ట్రారు, ఇల్లందు సబ్ రిజిష్ట్రారు వారి పరిధిలోని గల ఇల్లందు మండలం, ఇల్లందు గ్రామం, నెహ్రూనగర్, నందు గల ఇ.నెం. 5-9-29, **డాక్యుమెంట్ నెం. 868/2021,** స్థల విస్తీర్ణము: 98.00 చ॥గ॥, సర్వే నెం.537గల ఆస్తికిహద్దులు : **తూర్పు** : R & B Road, **పడమర** : B. బస్సీ మరియు 3 అడుగుల రోడ్డు, **ఉత్తరం** : బి. అనసూర్య ఇల్లు, **దక్షిణము** : సిసి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఎడతెరిపి లేని వర్షం.. జనజీవనం అతలాకుతలం

మణుగూరు టౌన్: కోడిపుంజుల వాగు ఉధృతిని పరిశీలిస్తున్న అధికారులు, ఇంటి గోడ కూలిన దృశ్యం; కరకగూడెం: దుప్పితోగు ఉధృతిని పరిశీలిస్తున్న అధికారులు

మణుగూరు టౌన్, జూలై 22: ఆదివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొడి పుంజుల వాగు ఉధృతంగా ప్రవహించడంతో రైల్వే బ్రిడ్జి సమీపంలో వాగు ఉధృతిని తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీనివాస్ పరిశీలించారు. మున్సిపాలిటీలోని మారపాకుల వెంకటేశ్వర్లు ఇంటి గోడ కూలిపోయింది. మణుగూరు గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఉన్న జడ్పీ గర్ల్స్ హైస్కూల్ రేకులు పగిలి ఉపాధ్యాయుల స్టాఫ్ రూంలో పడడంతో తృటిలో ప్రమాదం తప్పింది. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

జనజీవనం అతలాకుతలం

కరకగూడెం, జూలై 22: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం అతలాకుతలమైంది. సోమవారం మధ్యాహ్నం వరకు వర్షం కొనసాగడంతో వాగులు, వంకలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చెరువులు పూర్తిగా నిండి జలకళను సంతరించుకున్నాయి. ఏడూళ్లబయ్యారం సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు వెంటనే బంగారుగూడెంలో ఉన్న దుప్పితోగు ఉధృతిని స్థానిక ఎస్ఐలు రాజ్‌కుమార్, రాజేందర్, పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. వరదతాకిడికి వంతెన కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ట్రాక్టర్‌ను అడ్డుపెట్టి రాకపోకలు నిలిపివేశారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది శానిటేషన్ పనులు చేపట్టారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బూర్గంపాడు, జూలై 22: లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపాడు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. మండలంలోని ఎస్సీ కాలనీలో సోమవారం ఆమె పర్యటించారు. గోదావరి వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గోనెల నాని, సాదిక్ పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

బూర్గంపాడు - సోంపల్లి మధ్య రాకపోకలు బంద్

బూర్గంపాడు – సోంపల్లి మధ్యలో ఉన్న దోమలవాగు సమీపంలో రోడ్డుపైకి వరద రావడంతో ఈ రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి రేపు ఉదయానికి 3వ ప్రమాద హెచ్చరిక అయిన 53 అడుగులు చేరుకునే అవకాశం ఉంది. ఇదే తరుణంలో గోదావరి పెరిగి 53 అడుగులు చేరితే జిల్లాలో మరికొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లాలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

పినపాకలో జోరువాన

పినపాక, జూలై 22: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షానికి మండలం జలమయమైంది. చెరువులు మత్తడి పోస్తున్నాయి. పంట పొలాలను వరద ముంచెత్తింది. పెదవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. గోదావరి పరివాహక ముంపు గ్రామాలైన చింతలబయ్యారం, భూపతిరావుపేట, టీకొత్తగూడెం గ్రామాలను తహసీల్దార్ సూర్యనారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వరరావు సందర్శించి గ్రామస్తులను అప్రమత్తం చేశారు.

రెండో రోజూ ఆచూకి దొరకని గల్లంతైన వ్యక్తి

పోట్లపల్లి పెదవాగు చెక్‌డ్యాం వద్ద ఆదివారం చేపలు పట్టడానికి వెళ్లి వాగులో గల్లంతైన పాయం నాగేష్ ఆచూకి కోసం రెండో రోజు సోమవారం గాలింపు చేపట్టినా దొరకలేదు. పెదవాగు నుంచి కొండాయిగూడెం గోదావరి వరకు గాలించిన ఆచూకి లభ్యం కాలేదు. వరదల నేపథ్యంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నందున ఎవరూ చేపలు పట్టడానికి వెళ్లద్దని ఈబయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు.

వాగులు, కుంటల్లో చేపలు పడుతున్న ప్రజలు

చర్ల, జూలై 22: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అనేక చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. లింగాపురంపాడు, దేవానగరం, చింతకుంట చెరువులకు అలుగులుపడ్డాయి. చర్ల నుంచి దోసిళ్లపల్లి వెళ్ళేదారిలో ఉన్న చెరువు అలుగుపడడంతో ఆయా గ్రామాల ప్రజలు చేపల పడుతున్నారు.

దుమ్ముగూడెంక్క తూరుబాక బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న గోదావరి వరద, పినపాక: ఉధృతంగా ప్రవహిస్తున్న పెదవాగు, పినపాక: పాలాలను ముంచెత్తిన వరదనీరు

దుమ్ముగూడెం: పాలాల్లోకి చేరిన గోదావరి నీరు, పర్ణశాల ప్రధాన రహదారిపై చేరిన నీరు, బూర్గంపహాడ్: గ్రామస్తులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

చెక్కుల పంపిణీ

చెక్కు ఇస్తున్న కోరం కనకయ్య

టేకులపల్లి, జూలై 22: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు 71 మందికి చెక్కులను సోమవారం ముత్యా లంపాడు క్రాస్ రోడ్డు రైతు వేదికలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగభవాని, ఎంపీపీ బానోత్ మౌనిక, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన మెచ్చా

నివాళి అర్పిస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి, జూలై 22: మండలంలోని రాజాపురం గ్రామస్తుడు వీరయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు.

3,570 మంది రైతుల్లో 770 మందికే రుణ మాఫీ

పహాణీ నకళ్లతో రుణాలు తీసుకున్న రైతులకు మొండిచెయ్యి
రైతులందరికీ రుణ మాఫీ చేయాలని పీఏసీఎస్ సమావేశ తీర్మానం

మాట్లాడుతున్న చీమలపాటి భిక్షం

జూలూరుపాడు, జూలై 22: అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) పాలకవర్గ సమావేశం తీర్మానించింది. సంఘం కార్యాలయంలో సోమవారం పాలకవర్గ సమావేశంలో అధ్యక్షుడు చీమలపాటి భిక్షం మాట్లాడుతూ.. సంఘం పరిధిలో 3,570 మంది రైతులకు రూ.లక్ష లోపు రుణాలు ఉన్నాయని చెప్పారు. వీరిలో కేవలం 770 మందికే రుణం మాఫీ అయిందని, పహాణీ నకళ్లతో రుణాలు పొందిన 862 రైతులకు కాలేదని చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ వివిధ కారణాలతో రుణ మాఫీ కాని రైతులు మరో 1,938 మంది ఉన్నారని చెప్పారు. పహాణీ నకళ్లు ఉన్న రైతులకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసిందని గుర్తుచేశారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ పాలకవర్గం తీర్మానించిందని అన్నారు. సీఈవో రమణారెడ్డి, డైరెక్టర్లు యల్లంకి సత్యనారాయణ, చేపలమడుగు రాంమూర్తి, హేమ్లా, రజిని, రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలి



మాట్లాడుతున్న అన్నె సత్యనారాయణమూర్తి

దుమ్ముగూడెం, జూలై 22: రైతు భరోసాను ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం దుమ్ముగూడెంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలుగా ఏ ఇబ్బందులు పడకుండా వ్యవసాయానికి పెట్టుబడి సాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచిందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు మేము అధికారంలోకి వస్తే రైతుబంధును రైతు భరోసాగా మార్చి ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. వ్యవసాయ సీజన్ మొదలైనా ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు. ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎండీ జానీపాషా, తునికి కామేశ్వరరావు, కొత్తూరు సీతారామారావు, నోముల రామిరెడ్డి, దామెర్ల శ్రీనివాస్, అల్లాడి వెంకట్, బొల్లి సూర్యచందర్‌రావు, అశోక్ పాల్గొన్నారు.

రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, జూలై 22: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ. 30లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను అర్చకులు ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన,ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

అన్నదాన పథకానికి రూ. 50వేలు వితరణ

భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం వేమగుంటకు చెందిన పువ్వాడ వెంకటలక్ష్మి రూ. 50వేలు సోమవారం సాయంత్రం ఆలయ అధికారులకు అందజేశారు. తొలుత వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాలను సందర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. దాతను ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు గోపాల కృష్ణమాచార్యులు, ఆలఇ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులను భద్రాచలానికి తరలింపు

గర్భిణులను భద్రాచలం తీసుకెళ్తున్న వైద్యసిబ్బంది

చర్ల, జూలై 22: గోదావరి గంటగంటకూ పెరిగి మండలంలోని పలు గ్రామాలను వరద నీరు ముంచేత్తింది. ఏ క్షణానైనా భద్రాచలానికి రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉండడంతో ముందస్తూ చర్యలో భాగంగా మండలంలోని గర్భిణులను సత్యనారాయణపురం పీహెచ్‌సీ సిబ్బంది ప్రత్యేక వాహనంలో భద్రాచలం తరలించారు. సత్యనారాయణపురం పీహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ దివ్యనయన గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి భద్రాచలం పంపించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పాల్వంచ రూరల్, జూలై 22: మండలంలోని మారుమూల ప్రాంతంలోగల గొత్తికోయ గ్రామం సీతారాంపురం(దంతెలబోర పంచాయతీ) వాసులకు సీజనల్ వ్యాధులపై జగన్నాథపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు సోమవారం అవగాహన కల్పించారు. వాగులు వంకలు పొంగితే రాకపోకలకు ఇబ్బందులు ఉంటాయని చెప్పారు. అందుకే, ఆగస్టు 22 వరకు ప్రసవానికి ఉన్న గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరాలని సూచించారు. తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఆరోగ్య పర్యవేక్షకుడు కృష్ణయ్య, వైద్య సిబ్బంది విజయలక్ష్మి, జ్యోతి, నహేమియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా దంతెలబోర నుంచి సీతారాంపురం చేరుకునేందుకు వాగు దాటారు. అక్కడి నుంచి దాదాపు నాలుగు కి.మీ. దూరంలో ఉన్న ఆ గ్రామానికి నడిచి వెళ్లారు.

పునరావాస కేంద్రం సందర్శన

భోజనం వడ్డిస్తున్న కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, జూలై 22: పాత కొత్తగూడెం మూడో వార్డు ఎస్సీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోని వారిని ముందస్తు జాగ్రత్తగా అధికారులు పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి సోమవారం సందర్శించారు. అక్కడున్న నిర్వాసితులకు భోజనం వడ్డించారు. కౌన్సిలర్ పరమేష్ యాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్ పాల్గొన్నారు.

ఆర్సీవోగా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున

భద్రాచలం, జూలై 22: ఖమ్మం రీజియన్ గురుకులాల సమన్వయ అధికారిగా నాగార్జున సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఐటీడీఏ పీవో రాహుల్ అందుబాటులో లేక పోవడంతో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రేంజర్ నరసింహారావు సేవలు మరువలేనివి

ఆళ్లపల్లి, జూలై 22: ఆళ్ళపల్లి అటవీ రేంజ్ కార్యాలయంలో ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న రేంజర్ నరసింహారావు సేవలు మరువలేనివని ఆళ్ళపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బిక్షం, శేఖర్ అన్నారు. నరసింహారావు గుండాల మండలానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు సోమవారం ఆయనను కలిసి శాలువతో సన్మానించారు. వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సదా, నవీన్, ప్రవీన్, సద్గుణచారి, సతీష్, సత్యరాజ్ పాల్గొన్నారు.

వరద బాధితులకు అన్నదానం

అశ్వారావుపేట రూరల్, జూలై 22: పెదవాగు ప్రాజెక్టుకు గండి పడడంతో మండలంలోని గుమ్మడవల్లి, కొత్తూరు, వేలేరుపాడు మండలంలోని కమ్మరిగూడెం, మేడేపల్లి. అల్లూరి సీతారామరాజు నగర్ తదితర గ్రామాల్లోని ఇళ్లు మునిగాయి. బాధితులకు నారాయణపురం గ్రామస్తులు సోమవారం అన్నదానం నిర్వహించారు.

'రైతులందరి అప్పులను మాఫీ చేయాలి'

అశ్వారావుపేట టౌన్, జూలై 22: రైతులందరి అప్పులను ప్రభుత్వం బేషరతుగా మాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. పార్టీ స్థానిక కార్యాలయంలో సోమవారం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్‌లో వ్యవసాయ అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు, ధరణి ప్రామాణికమంటూ షరతులు విధిస్తున్నారని తప్పుబట్టారు. బేషరతుగా రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కె.పుల్లయ్య, పిట్టల అర్జున్, బి చిరంజీవి, ముళ్ళగిరి గంగరాజు, మడకం గోవిందు, సోడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండలో

చంద్రుగొండ, జూలై 22: పహాణీ నకళ్లతో రైతులు తీసుకున్న బ్యాంక్ రుణాలను మాఫీ చేయాలని సీపీఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ఎస్‌కె ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన సోమవారం రైతుల సమావేశంలో మాట్లాడుతూ... రైతులందరికీ రుణ మాఫీ చేస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని రేవంత్‌రెడ్డి విస్మరిస్తున్నారని విమర్శించారు. నాయకులు వరికూటి వెంకట్రావ్, కారం వెంకటేష్, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, పెద్ద వెంకన్న, కె రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

దమ్మపేట, జూలై 22: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీంద్ర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

అన్నపురెడ్డిపల్లి, జూలై 22: మండలంలో కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు, గతంలో రైతు బీమా చేయించుకోని రైతులు.. రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో అనూష ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తుదారుల వయసు 18 నుంచి 59 ఏండ్ల లోపు మధ్యన ఉండాలని పేర్కొన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లను దరఖాస్తుకు జత చేసి ఏఈవోకు ఇవ్వాలని తెలిపారు.

సూపరింటెండెంట్‌గా ప్రవీణ్‌కుమార్

ఇల్లెందు రూరల్, జూలై 22: మండల ప్రజాపరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్‌గా ప్రవీణ్‌కుమార్ సోమవారం విధుల్లో చేరారు. ఆయన గుండాల నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడి సూపరింటెండెంట్ శ్రీకాంత్ ఖమ్మం బదిలీ అయ్యారు.

గురువయ్యకు సన్మానం

ఇల్లెందు రూరల్, జూలై 22: సింగరేణి జీఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఎస్‌వో టు జీఎం మల్లారపు మల్లయ్య, పీవో శ్రీనివాస్, ఇంజినీర్ నర్సింహరాజు, కోయగూడెం పీవో శివశంకర్, డీజీఎం (సివిల్) రవికుమార్, సర్వే అధికారి బాలాజీనాయుడు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు

ఇల్లెందు రూరల్, జూలై 22: మండలంలోని మర్రిగూడెం, బాలాజీతండా, పెద్దగుంపు గ్రామాల్లో కొమరారం ప